## సమస్యలను నాణ్యతతో సత్వరమే పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపరిష్కారవేదిఇక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసర్వేకు సంబంధించి 292 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్నాయన్నారు. గ్రామసర్వేయర్ల ద్వారా వారంరోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాని ల్యాండెడ్ సర్వే ల్యాండ్ అండ్ సర్వే ఏడిఎని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించిన బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న 1131దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు తహశీల్దార్లు చొరవచూపాలన్నారు. గ్రామసచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్‌తో పాటు మనమిత్రకు సంబంధించి 11వేలమందిని నమోదు చేయాలన్నారు. జియోట్యాగింగ్‌కు సంబంధించి ఇంకా 683 సర్వీసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈకెవైసి త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో బండి ఆత్మకూరు వీవర్స్ కాలనీలో డ్రైనేజిసమస్య పరిష్కారంతో పాటు నీటిసమస్యను పరిష్కరించాలని దరఖాస్తు సమర్పించారు. రుద్రవరం మండలం బీరవోలుకు చెందని నరేష్ తన కూతురు పాణ్యం జ్యోతిరావుపూలే స్కూల్‌లో చదువుతున్నదని తల్లి చనిపోయినందున తండ్రి ఖాతాలో తల్లికివందనం జమచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో 172మంది అర్జీదారులు సమస్యలకు సంబంధించి దరఖాస్తులు చేయగా సంబంధిఇత అధికారులకు వాటిని పంపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలే బుద్ధిచెబుతారు

**– పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, జూన్16, ప్రభాతవార్త**

రానున్న రోజుల్లో చంద్రబాబుకు ప్రజలే బుద్ధిచెబుతారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆరోపించారు. వెల్దుర్తి వైకాపా కార్యాలయంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలా వైకాపా నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల అమలుపై ప్రశ్నిస్తే నాలుక మడత పెడతామన్న సిఎం చంద్రబాబుకు ప్రజలు తగిన శాస్తి చేస్తారన్నారు. చంద్రబాబుగారి ఏడాది పాలనలో అంతా అరాచకాలు, మోసాలే కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిద్రపోనివ్వమన్నారు. తల్లికి వందనం అందరికని చెప్పి కోతలు విధించారన్నారు. జనగ్ అంటే నమ్మకం -చంద్రబాబు అంటే మోసం అని ఆమె అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెడ్‌బుక్ రాజ్యాంగం ఈ రాష్ట్రంలో అమలు చేస్తూ మీడియా ప్రతినిధులపై, వైకాపా నాయకులపై అక్రమంగా కేసులు పెడుతూ వేధిస్తున్నారన్నారు. నిరుద్యోభృతి, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ఫించన్లు, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళలకు ఇస్తామన్న ఫించన్లు ఎక్కడా అని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో క్రిషగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, జిల్లావైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, క్రిష్ణగిరి మండల కన్వీనర్ ఆర్‌బి.వెంకటరాముడు, వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, క్రిష్ణారెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, శ్రీరాంరెడ్డి, గుంటుపల్లి జనార్ధన్‌రెడ్డి, సూదేపల్లి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, కమలాకర్, జి.యస్.ఆరిఫ్, మల్లికార్జున, చక్రపాణిరెడ్డి, ఎంపిటిసి రాజు, విక్రమసింహారెడ్డి, క్రిష్ణాపురం యల్లస్వామి, బిటి నాయుడు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌లో..నిలువుదోపిడీ..!

- అధికఫీజులతో సామాన్యులపై మోయలేని భారం
- పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మకాలు
- ఖచ్చితంగా కొనాల్సిందే అంటూ హుకుం
- ఎలాంటి బిల్లులు లేకుండ స్టేషనరీ, బుక్స్అందజేస్తున్న స్కూల్ యజమానులు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు




**ప్రస్తుత తరుణంలో సామాన్య, మధ్యతరగతి వారికి ప్రైవేటు విద్య అందని ద్రాక్షగా మారిందని చెప్పక తప్పదు. ఎందుకంటె ఆలూరులోని ప్రైవేట్‌స్కూళ్లలో ఒక స్కూల్‌కు మరో స్కూల్‌కు సంబంధం లేకుండ అధికఫీజుల మోతతో తల్లిదండ్రులను మరింత ఇబ్బదులకు గురిచేస్తున్నారు. వేసవి సెలవుల్లో ప్రైవేటు స్కూల్ యజమానులు తమ సిబ్బందిని కాన్వాస్‌పేరుతో ఆలూరు మండలంలోని పల్లెలకు పంపించి అమాయక తల్లిదండ్రులను వారి వలలో వేసుకున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు నమ్మ బలికించి వారి పిల్లలను జాయిన్ చేసుకుంటున్నారు. తీరా పాఠశాలలో చేరిన తర్వాత యాజమాన్యాల అసలురూపం బయటపడుతుంది. ఆలూరు మండలంలోని ప్రైవేట్‌స్కూళ్లపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..**

**ఆలూరు రూరల్, జూన్ 16, ప్రభాతవార్త :** ఆలూరు మండలంలో ప్రైవేటు స్కూళ్ల ఆగడాలు అంతాఇంతా కాదు. స్కూల్లు తెరిచి మూడురోజులు కాకముందే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెత్తి స్తున్నారు. అడ్మిషన్ అయ్యేంత వరకు తల్లిదండ్రులకు రాచమర్యాదలు చేసిన పాఠశాల యజమానులు నేడు విద్యార్థి తల్లిదండ్రులను చీడపురుగుల్లా చూస్తున్నారని చెప్పవచ్చు. ఇందుకు ప్రధాన కారణాలు. ఖచ్చితంగా తమ పాఠశాలలోనే పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలని నిబంధనలు విధించడంతో చేసేదేమి లేక తల్లిదండ్రులు కొనక తప్పడం లేదు. జీరో క్లాస్ పుస్తకాలు ఎంతకాదనుకున్న సుమారు రూ.3వేలు అవుతున్నాయి. అసలు ఓనమాలు రాని పిల్లలకు వేలకు వేలు ఫీజులతో పాటు వేల రూపాయల పుస్తకాలు కొనిపించి తల్లిదండ్రులను నిలువునా ముంచేస్తున్నారు. అయితే ఆలూరులో కొన్ని పాఠశాలల్లో అయితే తల్లిదండ్రుల వద్ద మీరు ఏమైనా మీ జేబు నుంచి తీసి ఇస్తారా, ప్రభుత్వం అందించిన సొమ్ముతోనే కదా మీరు కొనేది, ఇష్టం ఉంటే తీసుకోండి, లేకుంటే వెళ్లిపొండి అని హుకుం జారీ చేస్తున్నారు. చేసేదేమిలేక వారు చెప్పిన ధరలకే పుస్తకాలు, యూనిఫాం తీసుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు బిల్లు కావాలని అడిగితే ఒక చిత్తు కాగితంలో రాయించి అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు.

**అధికఫీజులతో సామాన్యులపై మోయలేని భారం:**

ఆలూరు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలో ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. స్కూల్‌కు ఒకరేటు చొప్పున వసూలు చేస్తుండగా ఇదేమిటని అడిగితే డిజిటల్ క్లాసులు, పోటీపరీక్షలు, ఇతర పరీక్షలు అని ముందుగానే ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అసలు తల్లిదండ్రులకు ఊపిరి ఆడనివ్వడం లేదని పలువురు ఖరోపిస్తున్నాయి. సంవత్సరంనకు ఒకసారి స్కూల్‌ఫీజులు పెంచుతూ బస్సుఫీజులను పెంచుతున్నారు తరగతులు మారే కొద్ది ఫీజులు పెంచుతూ పోతున్నారని, తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కష్టపడుతుంటే ప్రైవేటు స్కూల్ ఫీజుల మోతతో తమపై పడుతున్న భారాన్ని భరించలేకపోతున్నామని సామాన్య, మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు.

• వివరాలు 2లో

## 66 మంది పిల్లలకు నా పేరు ఉంది

**ప్యాపిలి జూన్16ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం జాబితాలో 66 మంది పిల్లలకు నా పేరు ఉందని ప్యాపిలికి చెందిన మహిళ దాసరి శోభ తెలిపారు. కానీ తమ ఇద్దరి పిల్లలకు సంబంధించి తల్లికి వందనం డబ్బులు జమ కాలేదని పేర్కొన్నారు. ప్యాపిలికి చెందిన మహిళ దాసరి శోభ బ్యాంకు ఖాతాను పరిశీలించామని, అందులో వెయ్యి రూపాయలు మాత్రమే ఉన్నాయని ఎస్బిఐ మేనేజర్ తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఒకే తల్లికి అనేక మంది పిల్లల పేర్లు నమోదు కావడం జరిగిందని ఎంఈవో తెలిపారు. మండలంలో 577 మంది పిల్లలకు ఆధార్ అప్ డేట్, టెక్నికల్ సమస్య వల్ల ఒక తల్లికి ఎక్కువ పిల్లలు నమోదు కావడం జరిగిందని వివరించారు. అటువంటి తల్లులకు తల్లికి వందనం నిధులు జమ కాలేదని తెలిపారు. 575 మందిని అప్ లోడ్ చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు వివరించారు. వారందరికీ తల్లికి వందనం నిధులు వారి ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. తల్లికి వందనం జాబితాలో కనిపించిన విచిత్రాలపై ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తల్లికి వందనం జాబితా ప్రకటించాలని ప్రజలు కోరారు...



## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కిట్లు... అందజేసిన ఎంఎల్ఏ జయసూర్య



**పగిడ్యాల, జూన్ 1, ప్రభాతవార్త**



పగిడ్యాల మండలంలో సోమవారం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను ఎంఎల్ఏ గిత్త జయసూర్య అందజేశారు. పాలమర్రి, సంకిరేణిపల్లెన, వనములపాడు, పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్ లలో విద్యను అభ్యషిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు కిట్లు అందజేశారు. పాలర్రిలో తల్లికివందనం లబ్దిదారులతో విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పగిడ్యాలలోని స్పెషల్ స్కూల్‌ను సందర్శించారు. సన్నబియ్యం విద్యార్థులకు మధ్యహ్నాం బోజనం కోసం అందజేయడం జరుగుతుందనీ, మెనూప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలనీ మధాహ్నాం భోజన నిరా వ్యాహకులను అదేవిధంగా తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారాలేదా అనీ పర్యవేక్షించవలసిన బాధ్యత హెచ్ఎంపై ఎంతైనావుందనీ అన్నారు. ఈరోజు బాధ్యతలు చేపట్టాను మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్నాం భోజనం పెడతామనీ సమాదానం ఇచ్చారు. స్పెషల్ స్కూల్ సమీపంలో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. పగిడ్యాలలో సిఎం రిలీఫ్‌పండు చెక్కును లబ్ధిదారులకు ఎంఎల్ఏ అందజేశారు. వనములపాడులో మద్దిలేటి మా ముగ్గురు పిల్లలకు తల్లికివందనం అమౌంటు పడిందనీ ఎంఎల్ఏ ఎదుట సంతోషం వ్యకంచేశారు. పగిడ్యాల ఏపిమోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు కిట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ పాఠశాలకు ప్రహారి గోడ లేదనీ, విద్యార్థుల సఖ్యను దృష్టిలోవుంచుకుని అధనపు గదులు మంజూరు చేయించాలనీ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు ఎంఎల్ఏను కోరారు. సంవత్సరం క్రితం చెప్పివుంటే మంజూరు చేయించేవారమనీ, అయిన భవిషత్తులో తప్పనిసరిగా మీ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపడతామనీ ఎంఎల్ఏ హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకం వల్ల లబ్ధిపొందిన విద్యార్థిని విద్యార్థులు సిఎం థ్యాక్స్, మంత్రి నారాలోకేష్ థ్యాక్స్, ఎంఎల్ఏ థ్యాక్స్ అంటూ ప్లేకార్డులు పట్టుకుని సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం అందిన విద్యార్థినీ విద్యార్థులు సంకిరేణిపల్లె, పగిడ్యాల దళితకాలనీలలో సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్‌లో బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఎంఎల్ఏ జయసూర్య పాఠశాల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించేందుక కృషిచేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఎంఈఓ -1, సుభాన్, ఎంఈఓ -2యర్రం మురలీమోహన్‌రెడ్డి, టిడిపి నాయాకులు దామోదరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, భూషిగౌడు, హనుమన్న, ఏపిమోడల్‌స్కూల్ పేరెన్స్‌కమిటీ చైర్మెన్ చిన్న నర్సింహులు, పగడం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, జూన్ 16, ప్రభాతవార్త :**

అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు..సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైజాగ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. రాష్ట్రంలో జూన్ 21 వ తేదీన యోగా కార్యక్రమంలో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొననున్నారని, ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నుండి దాదాపు 11 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా అన్ని వేదికల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల్లో యోగా కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు..మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి సంబంధిత సిబ్బందితో సమీక్ష నిర్వహించుకుని గుర్తించిన వెన్యూ ప్రదేశాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. యోగా కు సంబంధించి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## టెక్కె మార్కెట్‌యార్డు ప్రాంగణంలో.. యోగాభ్యసనాలు

**-పాల్గొన్న మంత్రి ఫరూక్, కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్**

**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులై ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్రన్యాయమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, తదితరులతో కలిసి మంత్రి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 5,200మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వస్తున్న నేపథ్యంలో ఈనెల 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆహ్వానించారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారని ఫరూక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగాదినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 7.6లక్షల మంది యోగాంధ్రలో పాల్గొనేందుకు నమోదు అయ్యారన్నారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటుచేయడానికి సహకరించిన ఆయుష్‌శాఖలకు, రామచంద్రమిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా మాట్లాడుతూ యోగాతో మానసిక ఉత్తేజం ఉంటుందన్నారు. ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా 5కోట్లమందితో యోగాభ్యసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్నిశాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలోపాల్గొన్నారు.



## కూటమి పాలన ప్రజలకు వెన్నుపోటు..

**– చెడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**ఆలూరు, జూన్16, ప్రభాతవార్త;**

కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు వెన్నుపోటుగా మారిందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వెన్నుపోటు పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెన్నుపోటు పుస్తకంలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని, ప్రజల ఆర్థిక భద్రత కోల్పోవడం వరకు పలు కీలక అంశాలను స్పష్టంగా పొందుపరిచామన్నారు. ఇది ప్రజలకు నిజాన్ని తెలియజేసే ప్రయత్నం మాత్రమే కాదు... కూటమి పాలన అసలు రూపాన్ని ప్రజల ముందు ఉంచే బలమైన ఆధారం అని చెప్పారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలు తిరగబడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, దేవనకొండ జెడ్పీటీసీ కిట్ట, ఆలూరు ఎంపీపీ జట్టప్ప గారి వీరేష్, వైఎస్సార్సీపీ తాలూకా విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాజు, వార్డుమెంబర్ వరుణ్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 114 ఫిర్యాదులు

**– ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం**

**– జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా**

**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి :**

నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంల సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లా ఎస్పి అధిరాజ్‌రాణాసింగ్ 114ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల్లో చట్టపరిధిలో ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. విచారణ అనంతరం సమస్య పరిష్కరిస్తామన్నారు. నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలని, నిర్లక్ష్యం తగదని ఎస్పి ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పి మాట్డాఉతూ దూర ప్రాంతాల నుంచి పోలీసు కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం సమీపంలోని పోలీస్‌స్టేషన్, సర్కిల్ కార్యాలయం, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. వాటిని కూడ పిజిఆర్ఎస్ ఫిర్యాదులుగా పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలియజేశారు.



# వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసు..

- బిడ్డను ఇచ్చిన మామ ఎన్టీఆర్‌ను పొడించి చంద్రబాబునాయుడు
- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, జూన్16, ప్రభాతవార్త;**
వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసునని, బిడ్డను ఇచ్చిన మామ ఎన్టీఆర్‌ను పొడిచింది సీఎం చంద్రబాబునాయుడేనని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో నాలుగు మండలాల వైఎస్సార్సీపీ నాయకుల సమక్షంలో వెన్నుపోటుపై పుస్తకం ఆవిష్కరణ, కరపత్రలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే వెన్నుపోటు రాజకీయం, తన స్వప్రయోజనాల కోసం ఎన్డీయే కూటమితో ఒకసారి యూపీఏ కూటమితో మరోసారి జతకట్టి ప్రజలను వెన్నుపోటు పొడిచింది చాలని, ఈ కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో అశాంతి, అరాచకం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అన్యాయం, అబద్ధాలలతో చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. మన జగనన్న పరిపాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి, మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం మండలాల కన్వీనర్లు భీమారెడ్డి, బెట్టనగౌడ, రాంమోహన్‌రెడ్డి, ప్రహ్లాద చార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, బూత్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్‌లో..నిలువుదోపిడీ..!

**పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు , యూని ఫాం అమ్మకాలు :**
ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, నోటుపుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాంలను తమ వద్దనే కొనుగోలు చేయాలి. పాఠశాల ఆవరణంలో బుక్‌స్టాల్ ఉంటుంది. బయటకు వెళ్లాలి స్సిన అవసరముండదని చెప్పి తమ వద్దనే కొనుగోలుచేయాలని పాఠశాల యజమానులు హుకుం జారీచేస్తునా న్నరు. ఒక వేళ పాఠశాలలో కాకుండ బయట పుస్తకాలు కొనుగోలు చేస్తే వాటికి తరగతి గదుల్లోకి అనుమతించడం లేదంటూ తల్లిదండ్రులు చెబుతున్నారు.అయితే సదరు విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలలో ఉండే బుక్‌స్టాల్‌ను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక సారి అధికారులు తనిఖీ చేస్తే ఖచ్చితంగా యాజమాన్యాల తీరులో మార్పువస్తుందని చెబుతున్నారు.

**చోద్యం చూస్తున్న అధికారులు :**
ప్రైవేటు పాఠశాలలో ఆగడాలకు అడ్డుకట్టవేయాల్సిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు అనుమతులు లేకుండ పాఠశాలలు ఏర్పాటుచేసి అర్హతలేని సిబ్బందిని నియమించి విద్యార్థుల జీవితాలతో చెలగామాడుతుంటే అధికారులు ఎందుకు నోరుమెదపడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మండల స్థాయి అధికారులున్నా వారంతా నామమాత్రమేనని చక్రం తిప్పేది జిల్లా అధికారులే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖను గాడిలోపెట్టాల్సిన అధికారుల తీరును తల్లిదండ్రులు ఎండగడుతున్నారు.అధికఫీజులు వసూలు చేస్తున్నా కాని నోరు ఎందుకు మెదపడం లేదంటూ నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలోని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోని, అధికఫీజులను నియంత్రించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఆలూరు ఎంఇఓ2 చిరంజీవిరెడ్డిని వివరణ కోరగా..**
పాఠశాలలు తెరచి నాలుగురోజులు అవతున్నదని, అధికఫీజులు వసూలు చేస్తున్నారని కాని, స్టేషనరీ బుక్స్ వాటిపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ స్కూల్‌పై దాడి చేసి తగుచర్యలు తీసుకుంటాన్నారు. అలాగే మండలంలోని ప్రైవేటు స్కూల్‌లు అధికఫీజులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి తెస్తే ఆ పాఠశాలపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతగా నిలిచిన కర్నూలు అథ్లెట్

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 16 ప్రభాతవార్త :**
గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఈనెల 14, 15 తేదీలలో మహిళలు మరియు పురుషులు విభాగాలలోకర్నూలు జిల్లా విజేతలు మెన్ విభాగంలో వెంకటేష్ నాయుడు షాట్ పుట్ ప్రథమ స్థానం మహిళల విభాగంలో మైత్రి ప్రథమ స్థానం హైహ్ జంప్ వెంకటేశ్వరి 5000,10000 ల్లు ద్వితీయ స్థానం ప్రసన్న 1500 మీటర్లు ద్వితీయ స్థానం సుకన్య 100 మీటర్స్హార్డుల్స్ ద్వితీయ స్థానం మదుకవ్యారెడ్డి 100 మీటర్స్ లో ద్వితీయ స్థానం సాధించారు ఇన్చార్జి సెక్రెటరీ లక్ష్మయ్య వీరందరిని అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీనివాసులు కాశీ రావు కోచ్ పాల్గొన్నారు .

# మహిళలు ఆర్థింగా రాణించాలి

- రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ



**దేవనకొండ, జూన్16, ప్రభాతవార్త;**
మహిళలు కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యం పెంచుకుని ఆర్థికంగా రాణించాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ పిలుపునిచ్చారు. మండలంలోని కప్పట్రాళ్ల, జిల్లెడబుడకల గ్రామాల్లో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కట్టు మిషన్ శిక్షణ ఇస్తూ, సబ్సిడీపై కట్టుమిషన్లను రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ అలియాస్ సుశీలమ్మ చేతులమీదుగా అందజేశారు. గ్రామంలోని మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యం సాధించి ఆర్థికంగా రాణించాలన్నారు. 50 శాతం సబ్సిడీతో ఇస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, అక్షిత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు మల్లంపల్లె రంగడు, ఇన్ఫిన్ ఫౌండేషన్ డైరెక్టర్ మహేష్‌కుమార్, కౌలుట్ల, బలరాముడు, ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగించాలి

- ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు, జూన్ 16, ప్రభాతవార్తః**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు 100 శాతం విజయ డంకా మోగించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహం నందు మండల పరిశీలకులు, మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి టిడిపి పార్టీ అబ్జర్వర్ పసల బంగారు రాము, లెవెల్ ఇంచార్జీలకు క్లస్టర్ కన్వీనర్లకు రాబోవు సంస్థాగత ఎన్నికల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించి పార్టీ అభ్యర్థులందరు విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ కన్వీనర్లు, సర్పంచులు, మండలస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో బీసీ సంక్షేమ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్




**ఆలూరు, జూన్16, ప్రభాతవార్త;**
నియోజకవర్గకేంద్రమైన ఆలూరులో బీసీ సంక్షేమ (పీమెట్రిక్) బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ గోవర్ధన్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బాలికల సంక్షేమ వసతిగృహం లేకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో చాలామంది బాలికలు మధ్యలోనే చదువుకు స్వస్థి చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆలూరులో బీసీ సంక్షేమ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణి, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, సుదీప్, బెళగండయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈశ్వర్, వీరేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

- తల్లికి వందనం పథకం నిధులు విడుదలపై మహిళలు హర్షం



**దేవనకొండ, జూన్16, ప్రభాతవార్త;**
తల్లికి వందనం పథకం నిధులు అర్హులైన మహిళల ఖాతాల్లో జమ కావడం పట్ల మహిళలు సోమవారం దేవనకొండలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ఇంట్లో చదువుతున్న పిల్లలందరికీ వర్తింపజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆ డబ్బులతో విద్యార్థుల చదువులకై వినియోగించుకుంటామని చెప్పారు. పథకాన్ని సక్రమంగా అమలు చేసిన కూటమి ప్రభుతా ్వనికి, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రికి వారు కృతజ్ఞతలు తెలియజేశరు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ఈదుల దేవనబండ సుభాన్, బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున, మలకన్న, వెంకటస్వామిగౌడ్,బండ్లయ్య, మహేశ్వర్‌రెడ్డి, చిన్నరామప్ప, జనసేన నాయకులు ఉచ్చీరప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అర్హులైన పేదలందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలి

**ఆత్మకూరు, జూన్16, ప్రభాతవార్త:**



అర్హులైన పేదలందరికి కూటమి ప్రభుత్వం రెండు సెంట్ల ఇళ్ళ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి రణదీర్, నాయకులు రామ్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలో పేదలందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం కార్యాలయం నుంచి బస్టాండ్, ఎంపిడిఓ కార్యాలయం వరకు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరికి సెంటున్నర స్థలం ఇస్తామంటున్నారు గతంలో మూడు సెంట్లు స్థలం ఇచ్చారు ఇప్పుడు రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు కొనకుండా గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఇచ్చారని దాంట్లో కూడా అనేక మందికి తొలగించారన్నారు. మేము అధికారంలోకి వస్తే పట్టణాలలోని పేదలందరికి రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి తమ ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. జగనన్న కాలనీలో హైవేలో స్థలాలు పోయిన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాబాష, నాగేశ్వరరావు, సురేంద్ర, వీరన్న, ఇస్మాయిల్, వెంకటేశ్వర్లు, వీరన ్న, వలి, కిరణ్, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

# పగిడ్యాలలో వినాయక గుడివద్ద నాగశేషులు మృతి

: దహన సంస్కారాలు చేసిన రెవెన్యూ సిబ్బంది



**పగిడ్యాల, జూన్ 16, ప్రభాతవార్త :**
పగిడ్యాలలో వినాయకుడి గుడివద్ద బోయ నాగశేషులు (52) తెల్లవారు జామున మృతి చెందారు. సమాచారం తెలియడంతో గ్రామ రెవెన్యూ అధికారికి, పోలీసులకు గ్రామసేవకులు సోమవారం తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు. గ్రామస్తుల కథనంమేరకు వివరాలు ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పాలమర్రి గ్రామము నీటిముంపునకు 1981లో గురికావడంతో గ్రామాన్ని పగిడ్యాల గ్రామ శివారులో పున: నిర్మాణం చేపట్టారు. ఈనేపథ్యంలో పాలమర్రికి చెందిన బోయ నాగశేషులు గడివేముల మండలం చేరుకున్నారు. భార్య వదిలిపెట్టడం వీరికి పిల్లలు లేకపోవడంతో వంటరివాడైన నాగశేషులు ఎవరైనా అన్నంపెడితే తినడం రాత్రివేళలలో తలదాచుకుంటూ జీవనసాగించేవాడు, 3రోజుల క్రితం వనములపాడులో బావమర్థివద్దకు వెళ్లాడు. అడుక్కొని తింటూ ఎందుకు తీరుగుతావు ఇక్కడే వుండమనీ బావమర్థి చెప్పాడు నందికొట్కూరుకు వళ్లివస్తాననీ చెప్పిన నాగశేషులు ఆదివారం రాత్రి పగిడ్యాలలో అన్నంపెడితే తిన్నాడు వినాయకుడి గుడి వద్ద రాత్రి నిద్రిస్తూ తెల్లవారుజామున ఎప్పుడు మృతి చెందాడో తెలియదు. శవమైపడివున్న దృశ్యం చూసి గ్రామసేవకులు ఆరాతీయగా పాలమర్రికి చెందిన బోయ నాగశేషులుగా గుర్తించి గ్రామ విఆర్ఓ నాగన్నకు విషయం చెప్పడంతో పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు. నాగశేషులు శరీరంపై ఏలాంటి గాయాలు కనిపించలేదు. వనములపాడులో ఇన్న బావమర్థి నాగశేషులుకు ఎవ్వరుకూడా శత్రువులులేరనీ అనారోగ్యంతో మృతి చెందివుండవచ్చని చెప్పారు. దీంతో పోలీసులు బందువులకు అప్పకించడంతో గ్రామ రెవెన్యూఅధికారి నాగన్న సిబ్బంది సొంత డబ్బుతో దహనసంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి బందువులు, గ్రామసేవలకులు పాల్గొన్నారు.

# మహానంది మండలం టిడిపి పరిశీలకులుగా చల్లె హరినాద్‌రెడ్డి

**పాములపాడు రూరల్, జూన్ 16, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామానికి చెందిన చల్లె హరినాథ్‌రెడ్డి శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలానికి టిడిపి మండల పరిశీలకులుగా ఆ పార్టీ అదిష్టానం నియమించింది. చల్లె హరినాథ్‌రెడ్డి టిడిపి పార్టీలో సుదీర్ఘంగా పార్టీకోసం పనిచేస్తు పార్టీ అధికారలో ఉన్నా లేకున్నా ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని పార్టీ కోసమే నిరంతరం కృషిచేస్తున్నారు. హరినాథ్‌రెడ్డి ఎర్రగూడూరు గ్రామానికి రెండుసార్లు సర్పంచ్‌గా, 2004 నుండి 2024 వరకు దాదాపు 10 సంవత్సరాలు పాములపాడు మండల టిడిపి అధ్యక్షుడిగా పనిచేశారు. ఈసందర్బంగా హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ అధిష్టానం మహానంది మండల పరిశీలకులుగా నన్ను నియమించడం పట్ల మరింతగా పార్టీకి సేవచేసుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. అదిష్టానం ఇచ్చిన బాధ్యతను పార్టీ బలోపేతానికి రానున్న కాలంలో పార్టీ మళ్లి విజయానికి కృషిచేస్తానన్నారు. ఈబాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి నారా లోకేష్‌కు నాకు అవకాశం కల్పించిన నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్.గోపాల్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ

**ఆదోనిలీగల్, జూన్16, ప్రభాతవార్త;**



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డిని సోమవారం ఎమ్మెల్సీ డా.మధుసూదన్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసు కున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్య వంతుడై పార్టీలో చురుగ్గా గోపాల్‌రెడ్డి పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.

# ఏపి మోడల్‌స్కూల్ వసతిగృహానికి ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు ఉచితంగా అందజేసిన దాత భూషిగౌడు

**పగిడ్యాల, జూన్ 16,ప్రభాతవార్త:**
పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్ వసతిగృహానికి 15 ట్యూబ్‌లైట్లు, 5 ఫ్యాన్లు లక్ష్మాపురం టిడిపి నాయకులు భూషిగౌడు ఉచితంగా సోమవారం ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లుకు అందజేశారు. విద్యార్థినీల సమస్యను దృష్టిలోవుంచుకుని ఉచితంగా ఫ్యాన్లను, ట్యూబ్‌లైట్లను అందజేసిన దాత భూషిగౌడును ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయ బదిలీలలోభాగంగా ఏపిమోడల్‌స్కూల్ నుండి 13మంది బదిలీ అయ్యారు. విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న నేపథ్యంలో ఎంఎల్‌ఏ జయసూర్యకు విషయం తెలియజేయడంతో వారిని అభినందించారు. మీరు ఎక్కడ పనిచేసినా అక్కడున్న విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దావలసిన బాధ్యత గురువులపై ఎంతైనావుంటుందనీ ఎంఎల్ఏ జయసూర్య తెలిపారు. బదిలీపై వెళ్తున్న 13మంది ఆద్యాపకబృందాన్ని ఎంఎల్ఏ జయసూర్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ -1,సుభాన్, ఎంఈఓ -2 సుభాన్, తహశీల్దార్ శివరాముడు, ఎంపీడిఓ సుమిత్రమ్మ, జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు, పేరెన్స్‌కమిటీ చైర్మెన్ చిన్న నర్సింహులు, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, విజయ్‌చౌదరి, వెంటేశ్వర్లు, హనుమన్న, పగడం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిడుతూరు మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి

**ఆత్మకూరు, జూన్ 16, ప్రభాతవార్త:**



సోమవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్,ఎంసిపిఐ(యు) ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఐసా జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జున అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ఎన్సీపీఐయు జిల్లా కన్వీనర్ లాజరస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందర ఇచ్చిన హామీలో భాగంగా మిడుతూరు మండలం ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని మండలంలోని కడుమూరు ఉప్పలదడియ మాసపేట కలమందలపాడు పై పాలెం మండలంలోని. మిగతా అన్ని గ్రామాల్లో ఉన్న చుక్కల భూములను రైతులు. గత .100 సంవత్సరములుగా అనుభవంలో ఉన్న వారికి ఆన్లైన్లో రిజిస్టర్ చేయించాలి. ఈ పాస్ పుస్తకం మంజూరు చేయాలి. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం కేటాయించి 5.లక్షల గృహానికి మంజూరు చేయాలి రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నిబంధనలతో సంబంధం లేకుండా అర్హులైన కుటుంబ సభ్యులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణంలోని కర్నూల్ రోడ్డు బైరెడ్డి రాజశేఖర్ నగర్ లో గత. 18 సంవత్సరముల నుండి నివాసమున్న నిరుపేదలందరికీ పట్టాలు మంజూరు చేసి గృహాకు.5. లక్షల రూపాయలు మంజూరుచేయాలి రైతుల చుక్కల భూములకు రద్దుచేసి ఆన్లైన్ రిజిస్టర్ జరిగే విధంగా చర్య తీసుకోవాలన్నారు ఖరీఫ్ సీజన్లో రైతులకు కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి పాత రుణాలను రీ షెడ్యూల్ చేయాలన్నారు కౌలు రైతులకు తక్షణమే సి ఎల్ ఆర్ కార్డులు మంజూరు చేసి విత్తనాలు ఎరువులు అందే విధంగా చర్య తీసుకోవాలన్నారు ఈ సమస్యల పైన ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే కాలంలో రైతులందరికీ కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.. అనంతరం ఆర్డిఓ నాగజ్యోతి కి ఈ సమస్యలన్నిటిపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పందిస్తూ సమస్యల గురించి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు. కాపోగు సోమన్న. ఈ నరసింహులు ఎంసిపిఐ(యు)నాయకులు. పి మరి స్వామి లింగాల శ్రీనివాసులు రైతులు అబ్దుల్లాపురం వెంకటరమణ. శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# గోస్పాడులో మంత్రి సతీమణి పేరుమీద మసీద్ నిర్మాణానికి శంకు స్థాపన

### - కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు గ్రామంలో రాష్ట్ర న్యాయశాఖ ముస్లింమైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ సతీమణి స్వర్గీయ షెహనాజ్ పేరుమీద మసీదు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. మంత్రి ఫరూక్ చేతులమీదుగా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ఇస్లామిక్ పండితుల ఆధ్వర్యంలోఓ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన ఏడాదిలోనే నంద్యాలలో రూ.10కోట్ల నిధులతో ముస్లిం షాదీఖానా, ఈద్గామరమ్మత్తులు, ప్రహరీ గోడల నిర్మాణాలు చేపట్టామన్నారు. నూతనంగా



గోస్పాడులో నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. మసీద్ కోసం స్థలాన్ని విరాళంగా అందించిన టిడిపి నాయకుకులు మాజీ ఎంపిపి హుసేన్సాహెబ్ను ఘనంగా సన్మానించారు. అనంతరం మసీద్కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల ముందు గోస్పాడులో మసీదు నిర్మాణాని ్న ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లగా అప్పట్లో సహకరిస్తామని తెలియ జేశారన్నారుఎన్నికల్లో ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఫరూక్ మంత్రి కావడంతో అన్ని వసతులతో మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లామిక్ విద్యావేత్తలు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి.ఫయాజ్, చాబోలు ఇలియాస్, మనియార్ ఖలీల్, హుసేన్ సాహెబ్, దూదేకులహుసేన్, జబ్బార్, మౌలాన, అబ్దుల్సలాంమౌలాన, అబ్దుల్సలాం, యాసిన్, మాబాష, గోస్పాడు గ్రామ టిడిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్బైడ్ పరిశ్రమ కార్మికులను ఆదుకోవాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాక్రిష్ణ




**కర్నూలు, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు మండలం దిన్నెదేవరపాడు పరిధిలో ఉన్న విబిసి(కార్బైడ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాక్రిష్ణ కోరారు. ఈమేరకు కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చాలని కోరుతూ సోమవారం కర్నూలులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాక్రిష్ణ మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త రామారావు నడిపిని ఈ పరిశ్రమలో 25 సంవత్సరాలుగా 250మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. సకాలంలో తీసుకున్న అప్పులు చెల్లించనికారణంగా ఈ పరిశ్రమ లిక్విడేషన్కు వెళ్లిందన్నారు. లిక్విడేషన్ వారు పరిశ్రమను కోర్టు ద్వారా ఎవరైనా తీసుకుని నడపాలని చెప్పగా కామినిస్టీల్ యాజమాన్యం రూ.500కోట్లు విలువచేసే పరిశ్రమను రూ.100కోట్లకు లిక్విడేషన్ తీసుకున్నారన్నారు. పాతయాజమాన్యం కోర్టుకు వెళ్లడంతో ప్రస్తుతం పరిశ్రమ వ్యవహారాలు కోర్టులో ఉన్నాయన్నారు. 2013 నుంచి ఈ పరిశ్రమ ఒడుదుడుకులతో 2019వరకు నడవగా కార్మికుల పిఎఫ్ కాంట్రిబ్యూషన్ కట్ చేసిన యాజమాన్యం తన వాటా చెల్లించకపోవడంతో రూ. 3కోట్ల పిఎఫ్ బకాయిలు పేరుకుపోయాయన్నారు. దీంతో పదవీవిరమణ చేసిన వారికి పెన్షన్ అందడం లేదన్నారు. పిఎఫ్ బకాయిలు చెల్లించకుండ పరి శ్రమ మెటీరియల్ను తరలించే ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకున్నారన్నారు. కామినిస్టీల్ వారు గతంలో వైకాపా ప్రభుత్వం ఉన్నప్పుడు రాజకీయ నాయకుల అండతో మెటీరియల్ తీసుకువెళ్లే ప్రయత్నాన్ని కార్మికులు అడ్డుకున్నారన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మెటీరియల్ తరలింపుపై గట్టి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మెటీరియల్ తరలిస్తే కార్మికులకు తీ వ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. గ్రీన్ ట్రిబునల్ కోర్టులో సైతం కేసు నడుస్తున్నదన్నారు. రాత్రిసమయంలో మెటీరియల్ను తరలించే ప్రయత్నం చేస్తునా ్నరని ఆరోపించారు. కొంతమంది కార్మికులు చనిపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టరు జోక్యం చేసుకుని మెటీరియల్ తరలించడాన్ని నిరోధించి పిఎఫ్ బకాయిలు చెల్లించి పరిశ్రమను తెరిపించి 250 కుటుంబాలను ఆదుకోవాలని రాధాక్రిష్ణ విజ్ఞప్తి చేశారు.

## కోసిగి ఆసుపత్రిలో గుండె నిపుణులను నియమించాలి..

### :-వైద్యశాల ఎదుట సిపిఐ ఆందోళన..

**కోసిగి, జూన్ 16, ప్రభాతవార్త:** కోసిగి ప్రభుత్వాసుపత్రిలో గుండెవ్యాధి నిపుణులను ఏర్పాటు చేసి పేదలకు వైద్యం అందించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానికి ఆసుపత్రి ఎదుటసిపిఐ నాయకులు ఆందోళన చేపట్టా ్రు..ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లాసిపిఐ కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కోసిగి మండలంలో 28 గ్రామాలు




ఉన్నాయని మండలంలో సుమారు 60వేల జనాభాఉన్నప్పటికీ సరైన వైద్య సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు.. ఎవరికైన ఛాతి నొప్పితో ఆసుపత్రికి వస్తే ఇక్కడ ఈసీజీఇతర పరికరాలు, గుండెకు సంబందించిన మిషన్లు లేకపోవడంతో రోగులు పలు ఇబ్బందులు పడుతున్నారనన్నారు.. ఛాతి నొప్పి భరించలేక ప్రైవేట్ఆసుపత్రులను ఆశ్రయిస్తూ పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారనా ్నరు..ముఖ్యంగా గుండెవ్యాధి ఉన్న వారికి కోసిగి ఆసుపత్రిలోనే పరీక్షనిర్వహించి వైద్యం చేయాలన్నారు.. అలాగే కాన్పులు సమయంలో గర్భిణికి బిడ్డ అడ్డం తిరిగితే సిజేరియన్ ఆపరేషన్ చేసేందుకు అవసరమైన సౌకర్యంలేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతూ వ్యయప్రయాసాలకొర్చి పురుడు చేసుకుంటునన్నారని, కావున కోసిగి ఆసుపత్రిలోనే సిజేరియన్కు సంబంధించిన పరికరాలను, వైదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు..ప్రభుత్వం వెంటనే స్పందించి కోసిగి ఆసుపత్రిపై ప్రత్యేకదృష్టి సారించి నిపులైన వైద్యులను నియమించి వైద్య సేవలను అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు ఓంకారస్వామి,ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరేష్, శ్రీనివాసులు వీరారెడ్డి, ఈరన్న, కార్యకర్తలు, తదితరులు పాల్గొనా ్నరు.

## తల్లికి వందనం..అంగన్వాడీలకు వర్తింపచేయాలి..

### - తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిరసన..

**కోసిగి, జూన్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంకు అంగన్వాడీలను కూడా అర్హులుగా చేసి వారికి తల్లికి వందనం పథకంవర్తింప చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు



మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ రాష్ట్రంలోని తల్లులకందరికి చదువుతున్న పిల్లలకోసం తల్లికి వందనం పేరిట నగదును వారి ఖాతాల్లోకి జమ చేసారని, అయితే ఈ పథకంకు సంబందించి అంగన్వాడీలను పక్కకు పెట్టడం సరికాదన్నారు. చిరుద్యోగులైన అంగన్ వాడీలకు వచ్చే జీతం చాలా తక్కువగా ఉంటుందని, రూ.11వేలు మాత్రమే వారికి వేతనాల కింద అందించడం జరుగుతుందనా ్నరు. ప్రభుత్వం మాత్రం వీరిని విస్మరించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా అన్లైన్లో చూపించి జీతం ఎక్కువగా వస్తుందని వారికితల్లికి వందనం పథకంను వర్తింపచేయకపోవడం విచారకరమన్నారు. గతం అంగన్వాడీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, కనీసం ఈకూటమి ప్రభుత్వంలోనైనా అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేసారు.. అనంతరం ఉపతహశీల్దార్ రుద్రగౌడ్కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వీరేష్, అంగన్వాడీ నాయకులు హెప్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మి, సుజాత, పద ్మ, వనిజా శైలజ, తిక్కమ్మ, భాగ్యలక్ష్మి, రాణి, జ్యోతి, లలిత, మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారికి వీడ్కోలు...

### - ఏఓ హేమసుందర్రెడ్డి సేవలు మరువలేనివి

**గడివేముల, జూన్16, ప్రభాతవార్త;** మండల వ్యవసాయాధికారి (ఏఓ) హేమసుందర్రెడ్డి సేవలు మరువలేనివని గడివేముల టీడీపీ సీనియర్ నాయకులు దేశం సంజీవరెడ్డి, పాణ్యం మార్కెట యార్డు డైరెక్టర్ డి.రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో బదిలీపై నంద్యాలకు వెళ్తున్న ఏఓ హేమసేందర్రెడ్డికి పూల



మాలలు, దుశ్శాలువాలు వేసి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవో హేమసేందర్రెడ్డి రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు, సలహాలు అందించేవాడన్నారు. ఆయన బదిలీ బాధాకరమన్నారు. ఆయన ఎక్కడ విధులు నిర్వహించినా రైతులకు మేలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడివేముల మాజీ సర్పంచ్ జమాల్బాషా, రైతులు పాల్గొన్నారు.

## దళిత రైతుకు న్యాయం చేయండి

**హోళగుంద జూన్ 16,ప్రభాతవార్త :** దళిత రైతు కు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం వారు తాసిల్దార్ నిజాముద్దీన్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద గోనెహాల్ గ్రామం రెవెన్యూ రికార్డులలో సర్వే నంబర్ 8 పైకి ఆన్లైన్ అడంగల్ నందు వందవాగిలి గ్రామ హరిజన లింగప్ప సన్నాఫ్ నరసప్ప యొక్క భూమిలో ఇతరులు అక్రమంగా చేసుకున్నారన్నారు అడంగల్ నమోదును రద్దు పరచి లేట్ లింగప్ప కుమారుడు



హరిజన కాలింగ పేరు నమోదు చేయాలని తాసిల్దార్ నిజాముద్దీన్ ను కోరారు దళిత సామాజిక వర్గం మాదిగ కులానికి చెందిన నిరక్షరాస్యుడైన హరిజన కాలింగప్ప సన్నాఫ్ లేట్ లింగప్ప యొక్క ఆవేదనను తమరి దృష్టికి తీసుకొని వస్తూ సమస్య పరిష్కారం మరియు న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ సమర్పిస్తున్న పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు అర్జీ సమర్పించామన్నారు వంద వాగిలి గ్రామ నివాసి హరిజన కాలింగ సన్నాఫ్ లేట్ లింగప్ప కు హుళగుంద మండలం పెద్దగోనేహాలు గ్రామంలో పెద్దల నుండి వారసత్వంగా సంక్రమించిన సర్వే నంబరు 8 పైకి విస్తీర్ణం 2.11 ఎకరాల మెట్ట రకం వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి హరిజన కాలింగ తండ్రి హరిజన లింగప్ప సన్నాఫ్ నర్సప్ప సిరుగుప్ప తాలూకా ఉప్పార హుసల్లి గ్రామానికి చెందిన బొబ్బకుంటే శివన గౌడ్ వద్దనుండి తేదీ : 3004 1976 న కొనుగోలు చేసి డాక్యుమెంట్ నెంబర్ 365 1976 గా ఆదవాని సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ కలిగిన భూమి అన్నారు భూమి కొనుగోలు చేసినప్పటి నుంచి సర్వ హక్కులతో హరిజన లింగప్ప కుటుంబం ఆ తర్వాత హరిజన కాలింగ సాగు అనుభవమును కలిగి ఉన్నారు. ఈ భూమిలో వ్యవసాయం చేస్తూ వర్షాభావంతో పంటలు నష్టపోయి పంటసాగు కోసం చేసిన అప్పులను తీర్చడం కోసం ఆర్థికంగా బలహీనులైన దళిత సామాజిక వర్గం మాదిగ కులానికి చెందిన హరిజన కాలింగ కుటుంబం బెంగళూరుకు వలస వెళ్లిపోయారన్నారు. ఇదే అదనుగా బీడుగా ఉన్న పొలాన్ని ఆక్రమించిన చుట్టుపక్కల కొందరు రైతులు రెవెన్యూ రికార్డులలో తమ పేరుపై నమోదు చేసుకున్నారు. కొందరు భూమిలో సాగులో లేరు. యొక్క భూమి ఎంజాయ్మెంట్ స్కెచ్ ప్రకారంగా 7 మరియు 8 సర్వే నంబర్లలో రైతుల యొక్క భూమి కలిసిపోయి రైతులకు ఇబ్బందిగా మారింది. రెవెన్యూ రికార్డులపై సరైన అవగాహన లేని హరిజన లింగప్ప అడంగల్ రికార్డులు తన పేరుపై సరిగా పొందలేకపోయినాడు. కొనుగోలు ద్వారా సంక్రమించి పెద్దల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని హరిజన కాలింగ సాగు చేస్తూ సాగు అనుభవంలో ఉన్నాడు. కావున తాసిల్దారు వారు దళిత రైతు కాలింగ యొక్క సాగు అనుభవాన్ని గుర్తించి కొనుగోలు ద్వారా సంక్రమించిన భూమి యొక్క రిజిస్టర్ డాక్యుమెంట్లు పరిగణలోకి తీసుకొని హరిజన కాలింగ యొక్క భూమి యజమాన్య హక్కును గుర్తించి ఈ భూమి విషయంలో ఇతరులు చేసుకున్న అక్రమ ఆన్లైన్ నమోదును రద్దుచేసి హరిజన కాలింగ సన్నాఫ్ నర్సప్ప పేరుపై పెద్ద గోనెహాళ్ గ్రామంలో సర్వే నంబర్ 8 పైకి 2.11 ఎకరాల భూమిని నమోదు చేసి ఆన్లైన్ అడంగల్, ఈ పాస్ పుస్తకం మంజూరు చేయాలని వారు కోరారు.

## నేటి నుంచి పొలం పిలుస్తుంది కార్యక్రమం

### - రుద్రవరం మండల వ్యవసాయాధికారిణి సుమతి

**రుద్రవరం, జూన్ 16, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ 2025-2026కోసం ఈ ఏడాది జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రైతులకు సలహాలు సూచనలు అందించేందుకు మంగళవారం నుంచి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి జి.సుమతి తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ జూన్ 17న ఉదయం కె.కొత్తూరు (కోటకొండ), మధ్యాహ్నం చెంచుగూడెం(కోటకొండ), జూన్ 18న ఉదయం కోటకొండ, మధ్యాహ్నం పెద్దకంబలూరు, జూన్ 24న ఉదయం కొట్టాల, మధ్యాహ్నం శ్రీరంగాపురం, 25న ఉదయం బీరవోలు, మధ్యాహ్నం



యల్లావత్తుల, జూలై 1న ఉదయం అప్పనపల్లె, మధ్యాహ్నం చందలూరు, జూలై15న ఉదయం నక్కలదిన్నె, మధ్యాహ్నం మందలూరు, జూలై 22న ఉదయం తిప్పారెడ్డిపల్లె, మధ్యాహ్నం నరసాపురం, జూలై 23న ఉదయం తిమ్మనపల్లె, మధ్యాహ్నం ఆలమూరు, జూలై 29న ఉదయం ముకుందాపురం, మధ్యాహ్నం చిత్రేనిపల్లె, జూలై 30న హరినగరం, మధ్యాహ్న తండా(తిమ్మనపల్లె), ఆగస్టు 5న ఉదయం ఆర్.కొత్తపల్లె, మధ్యాహ్నం ఆర్.నాగులవరం, ఆగస్టు 6న ఉదయం టి.లింగందిన్నె, మధ్యాహ్నం రుద్రవరం, ఆగస్టు 12న ఉదయం కె.కొత్తూరు(కోటకొండ), మధ్యాహ్నం చెంచుగూడెం(కోటకొండ), ఆగస్టు 13న ఉదయం కోటకొండ, మధ్యాహ్నం పెద్దకంబలూరు, ఆగస్టు 19న ఉదయం డి.కొట్టాల, మధ్యాహ్నం శ్రీరంగాపురం, ఆగస్టు 20న ఉదయం బీరవోలు, మధ్యాహ్నం యల్లావత్తుల,, ఆగస్టు 26న ఉదయం అప్పనపల్లె, మధ్యాహ్నం చిన్నకంబలూరు, ఆగస్టు 28న ఉదయం కొండమాయపల్లె , మధ్యాహ్నం బి.నాగిరెడ్డిపల్లె, సెప్టెంబరు 2న ఉదయం పేరూరు, మధ్యాహ్నం ఎర్రగుడిదిన్నె, సెప్టెంబరు 3న ఉదయం చిలుకలూరు, మధ్యాహన ం చందలూరు, సెప్టెంబరు 9న ఉదయం నక్కలదిన్నె, మధ్యాహ్నం మందలూరు, సెప్టెంబరు 10న ఉదయం నల్లవాగుపల్లె, మధ్యాహ్నం ముత్తలూరు, సెప్టెంబరు 16న ఉదయం తిప్పారెడ్డిపల్లె, మధ్యాహ్నం నరసాపురం, సెప్టెంబరు 17న ఉదయం తిప్పారెడ్డిపల్లె, మధ్యాహ్నం ఆలమూరు, సెప్టెంబరు 23న ఉదయం ముకుందాపురం, మధ్యాహ్నం చిత్రేనిపల్లె, సెప్టెంబరు 24న ఉదయం హరినగరం, మధ్యాహం తండా(తిమ్మనపల్లె), అక్టోబర్1న ఉదయం ఆర్.కొత్తపల్లె, మధ్యాహ్నం ఆర్.నాగులవరం, అక్టోబర్ 3న ఉదయం టి.లింగందిన్నె, మధ్యాహ్నం రుద్రవరం గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో నేరుగా సంభాషించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారిణి సుమతి కోరుతున్నారు.

## వానాల గ్రామంలో కార్డెన్సెర్చ్

### - 25 మద్యం సీసాలు, 9 మోటార్ సైకిళ్ల స్వాధీనం

**పాములపాడు రూరల్, జూన్ 16, ప్రభాతవార్తః** పాములపాడు మండలం వానాల గ్రామంలో సోమవారం తెల్లవారు జామున ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్కుమార్రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్బాబు ఆధ్వర్యంలో వానాల గ్రామంలో కార్డెన్సెర్చ్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షిటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 25 క్వాటర్ బాటిల్స్ను ఎలాంటి ధృవపత్రాలు లేని 9 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేశారు.



ఈసందర్భంగా సిఐ సురేష్కుమార్రెడ్డి, ఎస్ఐ సురేష్బాబు గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గ్రామాల్లో ఏవరైనా పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. గ్రామాల్లో ఏవరైనా అనుమానితులుగా ఉంటే పోలీసులకు సమాచాం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలను ఏవరికి అందించకూడదన్నారు. ఈకార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్స్ ఖాజా, యాగంటి, శివకుమార్, సావేశ్వరుదు, రసూల్ పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారినిగా కలిమున్నిసా

**అవుకు రూరల్, జూన్ 16, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం వ్యవసాయ అధికారినిగా కలిమున్నిసా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆమె నందికొట్కూరులోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో టెక్నికల్ వ్యవసాయ అధికారిగా పనిచేస్తు బదిలీపై అవుకు రావడం జరిగింది. అవుకులో గతంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారి అబ్దుల్ హాక్ అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం నల్లమాడకు బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు.



## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ ఇవ్వాలి

### -కలెక్టర్కు వినతిపత్రం అందించిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్




**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీతో విద్యను అందించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ జిల్లా విద్యాశాఖధికారి జనార్దనరెడ్డికి పలు సూచనలు చేస్తూ జర్నలిస్టుల పిల్లలకు అన్ని కార్పొరేట్ పాఠశాలల్లో 50శాతం రాయితీ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ నాయకులు, జర్నలిస్టులు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొగాకు రైతుల సమస్యలను పట్టించుకోని పాలకులు

**గడివేముల, జూన్16, ప్రభాతవార్త;** పొగాకు రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.చంద్రుడు అన్నారు. సోమవారం మండలం లోని చిందుకూరు గ్రామ సమీపంలో ఉన్న జీపీఐ పొగాకు కంపెనీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీ లించారు. కొనుగోలు



వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యొక్క ఉన్నతాధికారులు ఉమామహేశ్వరావుతో వారు మాట్లాడారు. నత్తనడకన నడుస్తున్న పొగాకు కొనుగోలు, నాణ్యత పేరుతో ఒప్పందం కుదుర్చుకున్న రేటులో కోత విధించిన అంశం, నేటికీ రైతుల వద్ద అత్యధిక పొగాకు నిలువలు ఉండడం వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను కంపెనీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పొగాకు రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో పొగాకు రైతులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జయప్రతాపరెడ్డి, తిమ్మారెడ్డి, యేసన్న, రైతులు మౌలాలి, రామకృష్ణ, బాషా, కేశాలు, మధు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే వికసిత్ భారత్ లక్ష్యం

### - రాష్ట్ర అభివృద్ధికి బిజెపి పెద్దపీట - రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్రెడ్డి

**పాములపాడు రూరల్, జూన్ 16, ప్రభాతవార్తః** పేదలు అభివృద్ధి చెందడమే వికసిత్ భారత్ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్రెడ్డి, మండల అధ్యక్షులు రాయపాటి మురళిమోహన్లు అన్నారు. బిజెపి పథకాలపై ప్రజలకు అవగాహన కలి ్పంచారు. వికసిత్ భారత్ ముఖ్య లక్ష్యం పేదరిక నిర్మూలన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి



ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందన్నారు. విశాఖపట్నం, రైల్వేజోన్, రాష్ట్రంలో జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేంద్రం సహకరిస్తుందని అన్ని విధాల ఏపీకి న్యాయం చేస్తుందని రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఎంతగానో సహకారం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల వైస్ ప్రసిడెంట్ లింగాల గోపాలయ్య, నాయకులు చంద్రశేఖర్రెడ్డి, నాగలింగమయ్య, బాలస్వామి, ఆరోగ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**కోడుమూరు, జూన్ 16, ప్రభాతవార్త ః** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కర్నూలుకు చెందిన మారుతి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత వైద్య



శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ భాగ్యరత్న మాట్లాడుతూ కోడుమూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతి కంటి వైద్యశాల కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమ వాడపల్లి మాట్లాడారు. మానవుని దైనందిన జీవితంలో ఎంతో ప్రధానమైనది కంటి చూపన్నారు. అందుకే కంటికి సంబంధించిన వచ్చే వ్యాధులపైన ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. కంటి వల్ల వచ్చే వ్యాధులపై ఎప్పటికప్పుడు అవసరమైన చికిత్సలు చేయించుకోవాలని వీటిపై నిర్లక్ష్యం వహిస్తే కంటి చూపును కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. అనంతరం జరిగిన కంటి వైద్య శిబిరంలో 150 మంది వివిధ రకాల కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్,ఎమ్మార్ఈ ఎస్ నాయకులు ఆంధ్రయ్య, ఉపసర్పంచ్ మాదులు,పంచాయతీ సిబ్బంది సురేష్,కంటి వైద్య సిబ్బంది కట్టయ్య స్వామి,రియాజ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేకచర్యలు

### -సబ్యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి

**చాగలమర్రి, జూన్ 16, ప్రభాతవార్త;** దోమనివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆళ్లగడ్డ సబ్యూనిట్ మలేరియా అధికారి వివచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని ముత్యాలపాడు ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని కదిపురం తండాలో మలేరియా మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



ఆల్ఫాసైపర్మైత్రిన్ ద్రావణం పిచికారి చేసి ఇంటింటా గోడలపై చల్లాలన్నారు. ఈ ద్రావణం ప్రభుత్వం సరఫరా చేస్తు ్తందన్నారు. సుమారు పది నుంచి 12వారాల వరకు ద్రావణం ప్రభావం దోమలపై పనిచేస్తుందన్నారు. దోమకాటు వల్ల మలేరియా, టైఫాయిడ్, తదితర విషజ్వరాలు వస్తాయన్నారు. నివాస ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, సీసాలు, పాతరోళ్లు ఊరికి దూరంగా పడేయాలన్నారు. దోమతెరలు ప్రతి ఒక్కరు వాడాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో ఆరోగ్యవిస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ, హెల్త్అసిస్టెంట్ రాముడు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## కడప ఎంపీ వైయస్ అవినాష్రెడ్డిని కలిసిన ఆళ్లగడ్డ జేఏసి నాయకులు

**ఆళ్లగడ్డ, జూన్ 16, ప్రభాతవార్తః** కడప ఎంపీ వైయస్ అవినాష్రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్రెడ్డిలను ఆళ్లగడ్డ జేఏసి నాయకులు బీరువాల బాష, ఏపీ ముస్లీం సంఘాల నాయకులు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీ అవినాష్రెడ్డి 2025 వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు అలాగే సుప్రీం కోర్టులో కేసు



వేసినందుకు గాను ముస్లీం సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముస్లీం మైనార్టీ ప్రజా సంఘాల నేతలు మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ ముస్లీం ఫెడరేషన్ రాష్ట్ర సమన్వయకర్త హామీద్, ఆంధ్రప్రదేశ్ ముస్లీం వేల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు ఇబ్రహీం, మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాకీర్, మస్తాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

### - ఐఎఫ్టీయూ నాయకుల డిమాండ్

**ఆదోనిలీగల్, జూన్16, ప్రభాతవార్త;** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకప్ప, కుమార్, నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం వారు లేబర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన బీఓసీ బోర్డు నుంచి ఆయా ప్రభుత్వాలు వాడుకున్న నిధులను వెంటనే బోర్డుకు జమ




చేయాలన్నారు. బీఓసీ బోర్డులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ బోర్డును పునఃరుద్ధరించాలన్నారు. కొత్త సభ్యుల నమోదుతోపాటు ఐదేళ్ల ప్రాతిపదికన సభ్యత్వాలు రెన్యూవల్ చేయాలన్నారు. కార్మికులకు పీఎఫ్ పింఛన్, ఈఎస్ఐ సౌకర్యాలను అందించాలన్నారు.

# విద్యార్థులకు పలు సంస్కరణలు తీసుకువచ్చాం-మాజీ మంత్రి కెఇ ప్రభాకర్

**- గుంటుపల్లి ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు మాజీ మంత్రికెఇ ప్రభాకర్ చేతుల మీదుగా స్కూల్‌బ్యాగ్‌లు పంపిణీ.**



**వెల్దుర్తి, జూన్16, ప్రభాతవార్త**
తెదేపా ప్రభుత్వంలో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేలా పలు సంస్కరణలు తీసుకువచ్చామని మాజీ మంత్రివర్యులు కెఇ ప్రభాకర్ అన్నారు. మండలంలోని గుంటుపల్లి గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆహ్వానం మేరకు సోమవారం మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ గుంటుపల్లికి చేరుకున్నారు. ఆయనకు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు పూలు, మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రభుత్వం తరపున అందించే స్కూల్ బ్యాగ్స్, యూనిఫాం, పుస్తకాలను మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కెఇ ప్రభాకర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనాన్ని, నేడు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంను ఆహారంలో అందించడం తెదేపా హాయంలోనే జరుగుతుందన్నారు. పాఠశాలలకు మహార్దశ తెదేపా హాయంలోనే వచ్చిందన్నారు. సూపర్‌సిక్స్ హామీలలోని తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.13వేల చొప్పున ఇస్తున్నామని దీంతో తల్లితండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల తల్లితండ్రులు తమకు తల్లికి వందనం వచ్చిందని తెదేపా ప్రభుత్వానికి సిఎం చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు, శేషిరెడ్డి, శీను, స్కూల్ చైర్మెన్ గోగుల సుధాకర్, ఉపాధ్యాయురాలు నీరజ, నాయకులు శేషన్న, రామాంజనేయులు శీను, రామిరెడ్డి, శ్యామ్, రాజశేఖర్ వేణు, వంకరవి, ధను, అంగన్‌వాడీటీచర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మదాసి కురువ ల కోసం కలిసి పోరాడుదాం: ఎమ్మెల్యే పార్ధసారథి



**ఆదోని జూన్ 16 ప్రభాతవార్త:**
మదాసి కురువ ,మదాసి కురువల ఎస్సీ సర్టిఫికెట్ల మంజూరు కోసం కలసి పోరాడదాం అని ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి పిలుపు నిచ్చారు. సోమవారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి క్యాంపు కార్యాలయం నందు మదాసి కురువ మదారి కురువ ఎస్సి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి ని కలిసి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రెండు తెలుగు రాష్ట్రాల రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే ని కలిసి విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి మాట్లాడుతూ మాదాసి మదారి కురవలు పిల్లలు చదువులోనైనా, ఉద్యోగావ కాశాల్లో, ప్రమోషన్ల విషయం లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరికీ వారి జన్మ హక్కు అయిన ఎస్సీ కుల ధ్రువీ కరణ పత్రాలను ఇస్తేనే న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పార్థసారథి గారు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నీ కురవ లు ఉద్యమానికి సిద్ధం కావాలని, ఉద్యమం ద్వారా మాత్రమే మదాసి కురవల, మదారి కురవల ఉనికి కనిపిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఐక్యంగా , అన్ని వర్గాలు ఒక తాటిపైకి వచ్చి, ప్రజాస్వామ్యబద్ధంగా మనమందరం కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదాసి కురువ మదారి ఎస్సీ కురువ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగన్న , సుంకన్న , నాగరాజు గౌడ్ , తదితర పెద్దలు పాల్గొనడం జరిగింది

# సంక్షేమ భగీరథుడు జగన్‌మోహన్‌రెడ్డి

**- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**
**- రామదుర్గంలో 20 కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి చేరిక**



**చిప్పగిరి, జూన్16, ప్రభాతవార్త;**
సంక్షేమ పథకాల భగీరథుడు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని రామదుర్గం గ్రామంలో టీడీపీ పార్టీని వీడి వైసీపీలోకి 20 కుటుంబాల నాయకులు చేరారు. చిప్పగిరి వైసీపీ మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య, వైసీపీ సీనియర్ నాయకులు విక్రాంత్‌రెడ్డి, నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అనర్హులకు సంక్షేమ పథకాలను అందించి అర్హులను మోసం చేస్తోందన్నారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త వీరప్ప, వైసీపీ నాయకులు నాగరాజు, కుందనగుర్తి నాగప్ప, ఓబులేష్, మల్లికార్జునతో పాటు అధిక సంఖ్యలో రామదుర్గం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్‌పథకాలు అంగన్‌వాడీ ఆయాలకు వర్తింపజేయాలి

**- ఐసిడిఎస్ ఉన్నతాధికారికి వినతిపత్రం అందించిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు**



**కర్నూలు, జూన్ 16, ప్రభాతవార ప్రతినిధి**
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ ఆయాలకు సంక్షేమపథకాలు వర్తిస్తాయని రాష్ట్రముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాని ఎఐటియుసి అనుబంధసంఘం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలలితమ్మ కోరారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీలకు పథకాలను అమలు చేయాలని కోరుతూ జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంవతరం జయలలితమ్మ మాట్లాడుతూ అధికారంలోనికి రాకముందు చంద్రబాబునాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు సంక్షేమపథకాలు అందడం లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన అంశాన్ని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటివరకు ఒక్క సంక్షేమపథకాన్ని అమలుచేయలేదన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయాలని ఆమె డిమాండు చేశారు.

# అక్రమ మద్యం స్వాధీనం వ్యక్తి అరెస్ట్..

**కోసిగి, జూన్ 16, ప్రభాతవార్త**
మండల పరిధిలోని కడదొడ్డి గ్రామానికి చెందిన మజ్జిగ బసవరాజు అనే వ్యక్తి నుండి అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌కోసిగి సిఐ భార్గవరెడ్డి విలేకర ్లకు తెలిపారు.. జిల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, ఎక్సైజ్ సూపరింట టెండెంట్ సుధీర్ బాబుల నేతృత్వంలో అందినసమాచారం మేరకు కడదొడ్డిలో మజ్జిగ బసవరాజు అక్రమంగా కర్ణాటక మద్యంను విక్రయిస్తున్నట్లు తెలియడంలో తన సిబ్బందితో కలసి సిఐ భార్గవరెడ్డి అకస్మికంగా దాడులు చేసి పటు ్టకున్నటు ్ల తెలిపారు..ఇంట్లో నిలువ ఉంచిన కరా ్ణటక డిప్‌లు నాలుగు బాక్సులను గుర్తించి అక్రమ విక్రేత బసవరాజును అరెస్ట్ చేసినట్లు స్వాధీనం చేసుకున్న మద్యం సుమారు రూ.15 వేలు ఉన ్నట్లు తెలిపారు..ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ నాగేంద్ర, కార్తీక్, సిబ్బంది కిశోర్‌కుమార్, మునిరంగడు, భరత్, రవికుమార్, తిక్కయ్యలు ఉన్నట్లు తెలిపారు..



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**
**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**




వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ అంటువ్యాధులు ప్రబలకుండ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్టాఫ్ డయేరియా పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. వర్షాలతో నీరు కలుషితం కాకుండ మున్సిపల్ కమీషనర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇఒపిఆర్‌డిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో ఎక్కడ చెత్తాచెదారం అధికంగా ఉంటుందో వాటిని ఆశ, ఎఎన్ఎం వెక్టార్ యాప్‌లో ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. వాటిని పంచాయతీ సెక్రటరీ పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. వాటర్ అండ్ శానిటేషన్ యాప్‌లో కూడ హెచ్2ఎస్ పరీక్షలు నిర్వహించి ఎక్కడ నీటి కలుషితం లేకుండ క్లోరినేషన్ చేయాలన్నారు. పిఆర్ వన్ యాప్‌లో సరైన డేటా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితరక్తం

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**
**నంద్యాల, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి**



తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తనిధి కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేస్తారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కెసికెనాల్ కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం ఆవరణంలో ఉన్న రక్తనిల్వకేంద్రాన్ని కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక ్తనిల్వకేంద్రంలో హోల్‌బ్లడ్, ప్యాకెడ్ సెల్స్ విడివిడిగా అందుబాటులో ఉంటాయన్నారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తనిధి నిల్వకేంద్రంలో హోల్‌బ్లడ్, ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో ఉంచామన్నారు. అత్యవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రక్తనిధి నిల్వకేంద్రంలో ఉన్న ప్రీజర్, ఇన్‌క్యుబులేటర్, హాట్‌ఎయిర్, ఒవెన్ పరికరాల పనితీరును సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకుని పూర్తిస్థాయిలో వాటిని వినియోగించుకోవాలని సూచించారు. రక్తనిల్వ కేంద్రంలో ప్రథమచికిత్సలకు సంబంధించి కూడ అవసరం మేరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆవరణంలో నీడను ఇచ్చే మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాహకులు రక్తనిధి నిల్వ కేంద్రంలో ఏర్పాటుచేసిన సదుపాయాలపై కలెక ్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌బాబు, కో ఆర్డినేటర్ అబ్దుల్‌షమీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విరివిగా రుణాలివ్వాలి

**- కెడిసిసి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి ఎపి రైతుసంఘం వినతి**



**కర్నూలు, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంటరుణాలు ఇవ్వాని ఎపిరైతుసంఘం డిమాండు చేసింది. ఇందులో భాగంగా సోమవారం ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో కెడిసిసి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం రాష్ట్రకార్యదర్శి కె.జగన్నాథం, సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఎపి రైతుసంఘం కర్నూలు జిల్లా దంభోళంశ్రీనివాసరావు, సిపిఐ నగరసహాయకార్యదర్శి సి.మహేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు కెడిసిసి బ్యాంకు చైర్మన్‌తో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పదిహేను రోజులు కావడంతో రుణాల ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. వ్యవసాయంపై పెట్టుబడి భారీగా పెరిగిందని సూచించారు. మిరపకు ఎకరాకు రూ.2.5లక్షలు, ఉల్లికి ఎకరాలు రూ.లక్ష, ఏ పంట తీసుకున్నా ఎకరాకు రూ.50వేల పెట్టుబడి నుంచి రూ.2.50లక్షలు సాగుకు పెట్టుబడి అవుతున్నదన్నారు. కౌలురైతుకు కూడ పంటరుణాలు ఇవ్వాలన్నారు. భూయజమాని అనుమతి లేకుండ పంటరుణాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఉభయ కర్నూలు జిల్లాలో ఉన్న కెడిసిసి బ్రాంచిమేనేజర్లకు ఆదేశాలు జారీచేసి గతంలో ఇచ్చిన మొత్తాన్ని పెంచి పంటరుణాలు ఇవ్వాలని కోరారు. రైతులను ఆదుకునేది కెడిసిసి బ్యాంకు అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంకు చైర మ్‌న్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కెడిసిసి బ్యాంకు సమర్థవంతంగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన రుణాలను పెంచి రుణాలను అందజేస్తామన్నారు. ఎలాంటి ఆందోళన అవసరము లేదన్నారు. కెడిసిసి బ్యాంకు సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి : బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్ (జూన్ 16) ప్రభాతవార్త:**






నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికం అడ్వైజరి మెంబర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడకు చెందిన అస్లాం కుమారుడు జహీర్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న న్యూ వెల్కమ్ ఫోటో స్టూడియో ను బీసీ రాజారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో చాలామంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తూ సమయం వృధా చేసుకోవడం సమంజసం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కావాలంటే కుదరదని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆ నిధులతో స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకొని మరో పదిమందికి ఉపాధి చూపే స్థాయికి ఎదగాలన్నారు. ఒకరిని మోసం చేయకుండా కష్టపడి ఏ పని చేసిన తప్పు కాదన్నారు. వ్యాపార రంగం వైపు కూడా దృష్టి సారించాలన్నారు. సొంతంగా ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకున్న జహీర్ ను బీసీ రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించి స్టూడియో రంగంలో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు.

# కేంద్ర మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ



**మంత్రాలయం, జూన్16, ప్రభాతవార్త;**
మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థ వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మిగనూరు డీయస్పీ ఉపేంద్రబాబు, మంత్రాలయం సీఐ రామాంజులు ఉన్నారు.

# గుత్తేదార్లు నాణ్యతను పాటించాలి.

**: ఎమ్మెల్యే పార్థసారథి**



**ఆదోని రూరల్ జూన్ 16 ప్రభాతవార్త :**
గుత్తేదారులు నాణ్యతను పాటించాలని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. సోమవారం ఆదోని రైల్వే స్టేషన్ పరిధిలోని జరుగుతున్న టువంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ రైల్వే ప్రమాదాలను లో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాకుకు ఇరువైపులా ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తుందని ప్రమాదాలను అరికట్టేందుకు ఆదోనిలో కూడా ఇలాంటి పనులు అధికారులతో కలిసి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ముఖ్య ఉద్దేశం అకారణంగా పశువులు ప్రమాదాలకు గురికావడం ప్రమాదాల కట్టడికి ప్రహరీ గోడలు ఏర్పాటు చేయడం జరిగిందను తెలియజేశారు.

# ఏవోగా సుధాకర్ బాధ్యతలు



**ఆదోని రూరల్ జూన్ 16 ప్రభాతవార్త :** ఆదోని వ్యవసాయ మండల అధికారిగా సుధాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఏవో గా ఉన్నా అశోక్ కుమార్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆదోని వ్యవసాయ అధికారిగా ఓర్వకల్ నుంచి బదిలీపై ఆదోని ఏవోగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏదైనా సమాచారం కావాలంటే ఆర్.బి.కె కేంద్రాలలో లేక నేరుగా వ్యవసాయ కార్యాలయానికి వచ్చి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చుని ఆయన తెలిపారు.

# క్రిష్ణగిరి మండల టిడిపి ఎన్నికల పరిశీలికలుగా.. నరవ రమాకాంత్ రెడ్డి..!

**: అభినందనలు తెలిపిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు**



**పెద్దకడబూరు జూన్ 16 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన టిడిపి నేత రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండల టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా నియమితుల య్యారు సోమవారం రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిష్ణగిరి మండల తెలుగుదేశం నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతంపై చర్చించారు టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఎన్నికైనందు కు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రమాకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు

# పెద్దకడబూరు మండల ఏవోగా సుచరిత..!

**పెద్దకడబూరు జూన్ 16 ప్రభాతవార్త :**



పెద్దకడబూరు మండల వ్యవసాయ అధికారినిగా సుచరిత నియమితుల య్యారు నూతన వ్యవసాయ అధికారినిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న ఏవో వరప్రసాద్ బదిలీల్లో భాగంగా కోసిగి మండలానికి వెళ్లగా అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలో యోగా పనిచేస్తూ బదులుపై సుచరిత పెద్దకడబూరు మండలానికి ఏవోగా బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని రైతులకు ఏదైనా సమస్యలు వస్తే నేరుగా తనను సంప్రదించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు